అమృతాంజనేవారి
శ్రీమరమంధు
Amrutanjan
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని వాపులకు
దివ్యౌషధము

319644

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 91 FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 1-7-1958 Reg No M. 1118 6 పుటలు 7 నయాపైసలు

ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉంటే అంతర్యుద్ధం అసంభవం

ట్రిపోలీ రేవులో తీవ్ర పోరాటం

లెబనాన్ ప్రభుత్వ సంకల్పం

బెరూట్, జూన్ 29 నూతనవాణా రేవు అయిన ట్రిపోలీలో, లెబనాన్ ప్రభుత్వ సేనలకు తిరుగుబాటుదార్లకు మళ్ళీ పోరాటం ప్రారంభమైనట్లు తెలిసింది. తిరుగుబాటు సేనలకు మాజీ ప్రధాన మంత్రి శ్రీ రషీద్ కరామి జాయకత్వం వహించి పడుపుతున్నారు. సైన్యం కత్తి కొట్లాటలవల్ల మొదటి వారంలో 100 మంది చేలమట మరణించారు. తమవాళ్ళలో 140 మంది మరణించినట్లు, తిరుగుబాటుదార్లవారు చెప్పారు.

ఒకవైపు ఇలా పోరాటం సాగుతున్నా ఇరాక్ పైప్ లైన్‌లో నూనె రవాణాకాగాని నూనె శుద్ధిచేసే పనికాగాని అంతరాయ మేమీ కలుగలేదని ఇరాక్ పెట్రోలియం కంపెనీ ప్రతినిధి ఒకరు చెప్పారు. తన కర్మాగారంలో పనిచేస్తున్న 70 మంది విదేశీ ఇంజనీర్లకు-వీరిలో చాలామంది బ్రిటిష్‌వారు-ఉపద్రవం కలిగించే మూడన ఏమీలేదని కూడా ఆయన అన్నారు.

ట్రిపోలీచుట్టూ మోటడివేసి ఉన్న ప్రభుత్వ సైన్యాలు, తిరుగుబాటుదార్లు ఉత్తరంగా ఉన్న తమ తిరుగుబాటు బలంతో కలిసిపోలేకుండా అడ్డంకొట్టాలని ప్రయత్నిస్తున్నాయి. ఉత్తరం సిరియా సరిహద్దులవెంబడి ఉన్న ప్రాంతం ఇప్పుడు తిరుగుబాటుదార్ల ఆధీనంలో ఉంది. ఇటు ట్రిపోలీలోని తిరుగుబాటుదార్లకు ఉత్తరంగా ఉన్న తిరుగుబాటుదారుతో కలియలేకుండా చేసే ప్రయత్నంలో ప్రభుత్వ సైన్యం కృతకృత్యం కాగలదని ఆశిస్తున్నారు.

సమితి సైన్యం కావాలట

లెబనాన్ పరిస్థితి చర్చించేందుకు భద్రతామండలి సమావేశాన్ని సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్ ఏర్పాటుచేస్తారేమోనని, లెబనాన్ మంత్రివర్గం ఎదురుచూస్తోంది. ఒకవేళ హామర్‌షోల్డ్ ఏర్పాటు చేయకపోతే, మండలి సమావేశం కావాలని లెబనాన్ ప్రభుత్వమే తప్పకుండా ఆడుగుతుందని ప్రభుత్వవర్గాలవారన్నారు. మండలి సమావేశమైనప్పుడు, లెబనాన్-సిరియా సరిహద్దు పర్యవేక్షణకు, సమితి ప్రత్యేక సంస్థ దళం చాలదని, మూడవ పై దండయాత్రాంతరం, అక్కడికి పంపినట్లుగా సరిహద్దుల కావలాకు సమితి సైన్యాన్ని లెబనాన్‌లో నింపాలని, లెబనాన్ ప్రభుత్వం, మండలిని అడుగుతుందని కూడా వీరు చెప్పారు. ఇటువంటి ఆలోచన ఏదైనా వస్తే, పోలియట్ రష్యా వీటోచేయకుండా ఊరుకొంటుందన్న ఆశ ఏమీ లేదని, ప్రభుత్వానికి సన్నిహితులైన మరికొందరు వ్యాఖ్యానించారు.

"భద్రతామండలిలో పోలియట్ వీటో సంభవిస్తే, లాభంలేదని తెలిసినా అప్పుడు బిక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి వెళ్లేందుకు ప్రయత్నం జరుగుతుంది. బ్రిటన్ అమెరికాల సహాయం అర్థించేముందు, ఇప్పటి ఈ విషమపరిస్థితి నివారణకు అన్నిమార్గాలు అన్వేషించి చూడాలని లెబనాన్ ప్రభుత్వ సంకల్పం సమితి సహాయం కోసమై ప్రయత్నించడంలో, అసలు రహస్యం ఇది" అని ఈ వర్గాలవారు వివరించారు.

రాజీ ప్రయత్నం సాగలేదు

లెబనాన్ ప్రభుత్వానికి, తిరుగుబాటుదార్లకు మధ్య రాయబారాలు సాగించి రాజీ పడుదుదామని చేసిన ప్రయత్నమేమీ ముందుకు సాగలేదు. లెబనీస్ రాజకీయ ప్రముఖుడు శ్రీ

(రేవ పేజీ చూడుడు)

అధినేతల సమావేశం

రష్యాలేఖకు త్వరలో పశ్చిమ రాజ్యాల జవాబు

లండన్, జూన్ 29: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, ఫ్రెంచి ప్రధాని జనరల్ డీగాలీ కూడ బులుగ్నిన్ అధినేతల సమావేశం విషయంలో సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుష్చెవ్ పంపిన లేఖకు త్వరలో ఒకే విధమైన సమాధానం పంపుతారని తెలుస్తున్నది.

అధినేతల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు చేసే నిమిత్తం ప్రారంభించిన రాయబారాలను భిన్న పద్ధతులనికి పశ్చిమ అగ్రరాజ్యాలు ప్రయత్నిస్తున్నవని జూన్ 11న పంపిన లేఖలో శ్రీ క్రుష్చెవ్ ఆరోపించారు. పశ్చిమ రాజ్యాలు ఈ ఆరోపణను ఖండించగలవు.

అధినేతల సమావేశం విషయంలో శ్రీ క్రుష్చెవ్ తనవైఖరిని స్పష్టపరచాలని పశ్చిమ రాజ్యాలు కోరగలవని కూడా అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

ఈ లేఖలను ఈ వారాంతంలోనే రష్యాకు అందజేసి ఉండవలసినదని, వాటిని పంపడం కొంచెం కాలజాప్యం వాయిదా వేశారని వారు చెప్పారు.

డీగాలీతో మాక్మిలన్ సంప్రతింపులు

పారిస్, జూన్ 29: బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్, ఫ్రెంచి ప్రధాని జనరల్ షార్లస్ డీగాలీ నేడు ఇక్కడ సంప్రతింపులు జరిపారు.

రష్యా అటకాయించిన అమెరికన్ యుద్ధవిమానం

వాషింగ్టన్, జూన్ 29: అమెరికా విమానబలానికి చెందిన విమానం పోలియట్ పరిధుల్లోనికి ప్రవేశించినదనే ఆరోపణను అమెరికా ఈవేళ ఖండించి పట్టి, పోలియట్ యుద్ధవిమానాలు అమెరికా విమానాన్ని అటకాయించి బలవంతంగా రష్యాలో దిగేటట్లు చేసినవి.

ఆ విమానంలోని 9 మంది సైనికులను పోలియట్ అధికారులు నిర్బంధంలో ఉంచారు. వారిని వెంటనే విడుదలచేసి అమెరికాకు అప్పగించమని కూర్స్కాలోని అమెరికా రాయబారి పోలియట్ ప్రభుత్వాన్ని కోరగలరని ఇక్కడ అధికారిత్యా నల్లడించారు.

సైప్రస్ విప్లవకారుల నాయకుని ప్రకటన

నికోసియా, జూన్ 22: సైప్రస్‌లోని గ్రీకు జాతీయవాదుల జాయకుడు శ్రీ డిఫెంగిస్ నేటిరాత్రి ఇలా ప్రకటించారు: "ఆర్చిబిషప్ మకారియోస్ ప్రతిపాదించినవిధంగా సైప్రస్ ప్రజలతో రాయబారాలు ప్రారంభించడానికి బ్రిటన్‌కు అవకాశం కల్పించాలని కోరుతున్నాము.

"బ్రిటన్ సానుభూతి ప్రదర్శిస్తుందని, రక్తపాతాన్ని నిరోధిస్తుందని ఆశిస్తున్నాము."

ఇక్కడ పంచిపెట్టిన కరపత్రాలలో జాతీయవాద జాయకుడు సైప్రస్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించారు.

కర్ఫ్యూ రద్దు

నికోసియా (సైప్రస్), జూన్ 30: సైప్రస్‌లో అంతటా మూడు వారాలుగా అమలులో ఉన్న కర్ఫ్యూ నిర్బంధాలు గత పాయంకాలం రద్దుచేశారు. నికోసియాలోని తుర్కుల నివసించే ప్రాంతంలోమాత్రం గ్రీకు ఆర్చడాక్స్ చర్చిని ఎవరో తగులబెట్టిన తరువాత గత రాత్రి తిరిగి కర్ఫ్యూ అమలు పరిచారు.

బ్రిటిష్ అణువిద్యుత్ కేంద్రంలో ప్రమాదం

మితిమించిన వేగంవల్ల టర్బైన్ బద్దలైంది

కాల్డర్ హాల్ (కంబర్లాండ్), జూన్ 29 నిన్నరాత్రి ఇక్కడి అణువిద్యుత్ కేంద్రంలో టర్బైన్ ఒకటి, మితిమించిన వేగంవల్ల ముక్కలుముక్కలుగా బద్దలైపోయింది. ఈ ప్రేలుడువల్ల, టర్బైన్ ఉన్న హాలు పైకప్పుకు చిల్లిపడటమేగాక నిప్పుకూడా అంటుకొన్నది. నీటిగొట్టం పగిలి హాలంతా జలమయమైంది. టర్బైన్ ముక్కలు హాలంతా విరజిమ్మబడ్డాయి.

ప్రేలుడుసంభవించినప్పుడు టర్బైన్ హాలులో 20 మంది పనివాళ్ళున్నారు కాని, ఎవరూ గాయపడలేదు.

ఈ ప్రేలుడువల్ల అణురియాక్టరు యంత్రానికేమీ కెబ్బతగులలేదని జనరంగానుపడవలసిన పనిలేదని మేనేజర్ శ్రీ హెచ్ జి బాలే అన్నారు. టర్బైన్ హాలు మరమ్మతుచేసేంతవరకూ రియాక్టర్ యంత్రాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తామని వెల్లడించారు.

క్రితం అక్టోబరులో పూటోనియం యంత్రాగారంలో ప్రమాదం జరిగి పప్పుడు రేడియో ధార్మికత కలిగిన పదార్థాలు బయటికి తిప్పించుకునిపోయాయి కాని ఇవాళటి యీ ప్రమాదంలో అటువంటి అవకాశమేదీ లేదని శ్రీ బాలే చెప్పారు.

ఇవాళ ప్రేలిపోయిన [illegible] క్రితం బుధవారమే పనిప్రారంభించింది. ఇంతలోనే ఎందుకు ప్రేలిపోయిందో తెలియదు.

ప్రమాదకారణాల విచారణ

అణుశక్తిసంస్థ అధికారులు, ఈ ప్రమాద కారణాలను గురించి విచారణ ప్రారంభించారు.

రేడియో ధార్మికతకు జపానికి పోతే ప్రమాదమేమీ లేదని మామూలు విద్యుత్ కేంద్రాలలోమాదిరే, ఈ అణువిద్యుత్ కేంద్రంలోకూడా టర్బైన్ పరిధుల్లో ఉన్నదని, అణుశక్తిసంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బొంబాయి, జూన్ 29: కేంద్ర రైల్వే 1957 58 లో 28 కోట్ల 10 లక్షల మంది ప్రయాణీకులకు చేరవేసిందని అధికారులు ప్రకటించారు.

ప్రతిపక్షాలు ఐక్యంఅయినా కాంగ్రెసుకు బెడదలేదని పంత్ ప్రకటన

కలకత్తా, జూన్ 29 ప్రజాస్వామ్యంవల్ల ప్రజలకు విశ్వాసం ఉంటే, అంతర్యుద్ధం గురించి మాట్లాడడానికికూడా ఆస్కారం ఉండదని పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభను ప్రారంభిస్తూ దేశాంగశాఖ మంత్రి పండిత గోవిందవల్లభ్ పంత్ ఈవేళ ప్రకటించారు.

ఈ మహాసభ రెండు రోజులపాటు సాగుతుంది.

కేరళ రాష్ట్రంలోని అన్ని పక్షాలు ఏకమై కమ్యూనిస్టులను ప్రతిఘటించే పక్షంలో అంతర్యుద్ధం సంభవిస్తుందని కేరళ ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. ఆ ప్రకటనగురించి ప్రస్తావిస్తూ శ్రీ పంత్ ఇంకా ఇలాచెప్పారు "చాలా రాష్ట్రాలలో అశేష రాజకీయ పక్షాలుకలిసి కాంగ్రెసును ప్రతిఘటిస్తున్నవి. కాని మేము ఎప్పుడూ ధీర్యాన్నుచేసిన పాపాన పోలేదు. అమాటకు ప్రజాస్వామిక తరాలుఅన్నీ బలం పెంపొందించుకోవాలనే కాంగ్రెసు కోరుతున్నది."

విదేశీయాతీయ అంతర్జాతీయ సమస్యలనుగురించి చర్చిస్తూ పండిత పంత్ ఇలా ప్రకటించారు: "స్వాతంత్ర్యం సముపార్జించుకొన్న తరువాత ఆ దేశంలో సుస్థిరమైన పరిపాలనావ్యవస్థ నెలకొల్పడం మనం సాధించిన ఘన విషయాలలో ఒకటి. అన్నది ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి." తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవలజరిగిన సంఘటనలగురించి ప్రస్తావిస్తూ ఆలాష్ట్రంలో 86 గంటలలో ఇద్దరు ముఖ్యమంత్రులు ఒక గవర్నరు బర్తరఫ్ అయ్యారని పండిత పంత్ చెప్పారు. ఉజ్జ్వలమైన చరిత్రకలిగిన ఫ్రాన్స్‌వంటి దేశంలో కూడా తరచుగా మార్పులు వస్తూ ఉన్నవి.

ప్రభుత్వం స్థిరంగా ఉండేటట్లు చేయడంలోను, శాంతిభద్రతల రక్షణలోను ప్రజల సహకరించాలని పండిత పంత్ విజ్ఞప్తి చేశారు.

ప్రపంచంలో ఉన్నతమైన స్థానం

అంతర్జాతీయ రంగంలో భారతదేశం అగ్రరాజ్యకూటములలో చేరకుండా స్వతంత్రమైన విధానాన్ని, పండితుల సిద్ధాంతాలను అనుసరిస్తూ ఉన్న కారణంచేత ప్రపంచదేశాలలో ఉన్నతమైన స్థానం లభించినదని పండిత పంత్ చెప్పారు. ఈ స్థానాన్ని పోగొట్టుకోకుండా ఉండాలంటే మనం ఏ సిద్ధాంతాలను అనుసరిస్తున్నామని చెప్పకొంటూ ఉన్నామో వాటికి ఇకముందు కూడా తుచ తప్పకుండా అనుసరించడం అవసరం" మని ఆయన అన్నారు.

దేశీస్వాతంత్ర్యానికి భంగం కలుగకుండా చూడడానికి కాంగ్రెసువాదులు జాగరూకత వహించాలని పండితపంత్ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసును త్రోసి రాజనే సంస్థ లేదు

"అద్యతనభారతంలో కనీసం మరి 25 సంవత్సరాలలో కాంగ్రెసు స్థానాన్ని ఆక్రమించుకొన గలిగిన రాజకీయపక్ష మేమీ లేదు. ఈ విషయంలో మా ప్రతిపక్షాల వారికి సందేహం ఉండకూడదు. పనిలోపనిగా భారతప్రభుత్వ రవాణాశాఖ మంత్రి శ్రీ ఎస్ కె పాటిల్ చెప్పారు. మహాసభకు శ్రీ పాటిల్ అధ్యక్షత వహించారు.

శ్రీ పాటిల్ ఇంకా ఇలా చెప్పారు "పరిపాలనా నిర్వహణంలో అసంతృప్తి లేకపోయిన కారణంచేత కాంగ్రెసు పాలనపట్లు చేయవచ్చు. అయితే కాంగ్రెసువాదులు తమను తామే ఖండించుకొనరాదు.

కొందరు స్వలాభాపేక్షాపరులు కాంగ్రెసువాదులను తప్పదారి పట్టించడానికి కాంగ్రెసును మూసివేసే ఉద్యమం ప్రారంభించారు. వారి ఎత్తులలో పడి ప్రజలు మోసపోరాదు."

ఉత్తమ వ్యవసాయానికి అడవుల పెంపకం ముఖ్యం

మూడవ ప్రణాళికలో ఏటా 2 లక్షల ఎకరాలలో చెట్లు నాటటానికి పథకం

కోయంబత్తూర్, జూన్ 30 ప్రజాజీవితానికీ అడవులకూ సన్నిహిత సంబంధం ఉన్నదనీ, ఉత్తమ వ్యవసాయానికి మిగతా సాధనాలు ఎంత అవశ్యకమో, యీ అడవులు గూడా అంతే అవసరమనీ ప్రజలకు నచ్చచెప్పినప్పుడు, మన అటవీసంపద అభివృద్ధి చెందుతుంది అని దక్షిణాది అటవీ శాఖ రేంజర్ల కళాశాల పట్ట ప్రదానోత్సవంలో ప్రసంగిస్తూ కేంద్ర సహకారమంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ చెప్పారు.

ప్రజాక్షేమానికి అడవుల ప్రధానమైన భూమికను నిర్వహిస్తాయంటూ డాక్టర్ దేశ్‌ముఖ్ యింకా యీలా అన్నారు. ముందు తరాలవారు ఉన్నతమైన జీవనప్రమాణాన్ని పొందేటంలో అడవులు, అటవీసంపద కూడా సహాయపడతాయి.

మూడవప్రణాళికలో అడవుల అభివృద్ధి కార్యక్రమాలను దేశావసరాలకు అనుగుణంగా రూపొందించి, స్వయం సమృద్ధినిసాధించేవిధంగా లక్ష్యాలను నిర్ణయిస్తారని ఆశిస్తున్నాను.

కాబట్టి మూడవ ప్రణాళికలో అడవుల అభివృద్ధినిమయమైనపద్ధతిని పర్వతాలలో ముఖంగా జరుపవలసి ఉంటుంది. ఇప్పుడు ప్రతిసంవత్సరం 80 వేల ఎకరాల్లో అడవులను పెంచుతున్నారు. మూడవప్రణాళికలో దీనిని ఏటా 2 లక్షల ఎకరాలకు పెంచవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సలహా యిచ్చింది. దేశంలోని భూముల పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించి అడవుల అభివృద్ధి కార్యక్రమాలను ఒక

(రేవ పేజీ చూడుడు)

విద్యార్థుల సంఖ్య పెరిగి చదువుకు అవకాశాల కొరత

ప్రభుత్వ సహాయలోపంపై గుంటూరులో విమర్శ

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, జూన్ 28 పట్టణంలో విద్యార్థులు భగ్నుభారంలో ప్రవేశించు విషయం అతి కీలకంగా ఎరిగనుంచింది. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ప్రవేశ పరీక్షలు పెట్టి అటి పరీక్షలలో ప్రభుత్వ నియమముల ప్రకారం నెగిన వందలాది విద్యార్థులకు పాఠశాలల్లో ప్రవేశం దొరకక నిరాకరింపబడుచున్నారు. ప్రవేశమునకు అవకాశము కొన్ని విద్యాలయములలో కలదు కాని ఆ విద్యాలయములకు విద్యార్థులు వెళ్లుటకు వీలుగా లేదు. ముఖ్యంగా హిందూ కాలేజ హైస్కూలుకు సంబంధించిన శాలకు హైస్కూళ్ళలోను విద్యార్థుల ప్రవేశ సంఖ్య విపరీతంగా ఉండటంవల్ల అద్భుత చదువుకోవలసిన విద్యార్థులకు అవకాశం లభించటంలేదు.

ఈ క్లిష్ట పరిస్థితిని చర్చించి సత్వర చర్యల తీసుకొనుటకు నిన్న పాయంకాలం గాంధీ మార్కెట్‌లో పౌరులు బహిరంగసభ జరిగింది. పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ పడింపల్లి వెంకటలక్ష్మి నరసింహారావుగారు అధ్యక్షత వహించారు.

ప్రజాక్షేమానికి అడవుల ప్రధానమైన భూమికను నిర్వహిస్తాయంటూ డాక్టర్ దేశ్‌ముఖ్ యింకా యీలా అన్నారు. ముందు తరాలవారు ఉన్నతమైన జీవనప్రమాణాన్ని పొందేటంలో అడవులు, అటవీసంపద కూడా సహాయపడతాయి.

మూడవప్రణాళికలో అడవుల అభివృద్ధి కార్యక్రమాలను దేశావసరాలకు అనుగుణంగా రూపొందించి, స్వయం సమృద్ధినిసాధించేవిధంగా లక్ష్యాలను నిర్ణయిస్తారని ఆశిస్తున్నాను.

కాబట్టి మూడవ ప్రణాళికలో అడవుల అభివృద్ధినిమయమైనపద్ధతిని పర్వతాలలో ముఖంగా జరుపవలసి ఉంటుంది. ఇప్పుడు ప్రతిసంవత్సరం 80 వేల ఎకరాల్లో అడవులను పెంచుతున్నారు. మూడవప్రణాళికలో దీనిని ఏటా 2 లక్షల ఎకరాలకు పెంచవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సలహా యిచ్చింది. దేశంలోని భూముల పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించి అడవుల అభివృద్ధి కార్యక్రమాలను ఒక

(రేవ పేజీ చూడుడు)

ఐక్య ప్రతిపక్షం అంటే సంబూద్రిపాడ్‌కు బెదురు

'అంతర్యుద్ధం' బెదిరింపుపై త్రిలోక్ సింగ్ విమర్శ

జలంధర్, జూన్ 29 "కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ యం యస్ నంబూద్రిపాడ్, కమ్యూనిస్టులు ఎప్పుడూ ప్రభుత్వ వ్యతిరేకపక్షాల ఐక్యసంఘటన అవసరమని అంటూ ఉండేవారు కాని ప్రస్తుతం కేరళలో ప్రతిపక్షాల ఐక్య సంఘటన ప్రయత్నం సాగుతే అంతర్యుద్ధం వస్తుందని బెదిరించడం శోచనీయం" అని అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ త్రిలోక్ సింగ్ విమర్శించారు.

పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ త్రిలోక్ సింగ్ "కాంగ్రెస్ ప్రభుత్వం ఇమ్రాన్ జాగీ ప్రభృతులను నిర్బంధంగా విచారించదలచినపక్షి అక్రమంగా నిర్బంధంలో ఉంచి, రహస్యంగా విచారణలు జరపడం ప్రజాసోషలిస్టులు ఆమోదించరు" అన్నారు.

పంజాబు సరిహద్దుల్లో కాపటం వలన అక్కడ పరిపాలన ప్రజల సంతృప్తిని సంపాదించడం అవసరమనీ, ప్రభుత్వంలో మార్పులు రావడం జాతీయమనీ శ్రీ సింగ్ అభిప్రాయపడ్డారు. "పంజాబులో ప్లానింగ్ కమిషన్ అదే కాంక్షతో భిన్నంగా భూస్వాములు రైతులను పీడిస్తూ చేస్తున్నారు. ముప్పది ఎకరాలకు మించిలున్న భూస్వాములు, రైతులను బెదిరిస్తున్నారు. ముప్పది ఎకరాల వరకూ పొందిపెద్దల్కింద కాపు కొనాలనేదృష్టితో రైతులను బెదిరిస్తున్నారు. ఇలా చేయడం కూడదనిని" అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో పంట దెబ్బతిని తగిపోతున్నదనీ, ఆహారధాన్యాల ధరలు పెరిగిపోతున్నాయనీ ప్రభుత్వం ఇంత వరకూ ఎలాటిచర్యా తీసుకొనలేదనీ శ్రీ సింగ్ ఆందోళన వెల్లడించారు.

కేరళ శాసనసభలో చర్చ

త్రివేండ్రమ్, జూన్ 30: కేరళలోని ప్రతిపక్షాలు అవలంబిస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేక వైఖరి మూలంగా రాజ్యాంగ అంతర్యుద్ధానికి కారణమైన పరిస్థితి వంటిది ఏర్పడవచ్చు నంటూ కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ ఎమ్ ఎస్ నంబూద్రిపాడ్ ఇటీవల కోయంబత్తూరులో చేసిన ప్రకటన ఈవేళ శాసనసభలో చర్చకు వచ్చింది.

దేవికోళం ఉపఎన్నిక ముగిసిన తరువాత ముఖ్యమంత్రి అలాంటి ప్రకటన చేశారా అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె సి అబ్రహాం ప్రశ్నించారు.

ఈ సందర్భంలో త్రివేండ్రమ్‌లో పత్రికా విలేఖరులతో గోష్ఠిలో చేసిన ప్రకటన ప్రతినిధి ముఖ్యమంత్రి శాసన సభకు సమర్పించారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా శ్రీ నంబూద్రిపాడ్ ఇలా చెప్పారు.

"కాంగ్రెసులో కలిసి ప్రతిపక్షాలు అన్నీ గుడ్డిగా కమ్యూనిస్టు వ్యతిరేక వైఖరి అవలంబించడంవల్లను, ప్రజలను కమ్యూనిస్టులు, కమ్యూనిస్టేతరులు అనే రెండు వర్గాలుగా చీలదియాలనికి ప్రయత్నించడంవల్లను కేరళలో ఏర్పడిన పరిస్థితివంటిది ఏర్పడవచ్చునని మాత్రమే నేను చెప్పాను."

అయితే కమ్యూనిస్టుపార్టీ ఇంకా హింసాత్మకమైన విధానాలపట్ల, కలకత్తాలో యాపాలించిన పద్ధతులపట్ల విశ్వాసం కలిగి ఉన్నదా అని ఒక సభ్యుడు ప్రశ్నించారు.

కాసనసభ క్రిందటి సమావేశంలో ప్రతిపక్ష జాయకుడు హింసాపద్ధతి అవలంబించనున్నట్లు బెదిరించారని, అ రకమైన పద్ధతిపట్ల కమ్యూనిస్టు పార్టీకాని, రాష్ట్రప్రభుత్వానికి కాని విశ్వాసమేమీ లేదని శ్రీ నంబూద్రిపాడ్ చెప్పారు.

అధ్యక్షుని అనుమతితో తన ప్రకటన వివరిస్తూ ప్రతిపక్ష జాయకుడు శ్రీ సి.

(రేవ పేజీ చూడుడు)

ప్రకటన
బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
1958 జూలై 1 వ తేదీ నుండి
3 యేండ్ల 5 యేండ్ల
క్యాష్ సర్టిఫికేట్లు
జారీచేయుదురని ప్రకటింప వంతఎంచుచున్నారు
టి ఆర్ లాల్వాని,
జనరల్ మేనేజర్

ప్రకటన
బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
1958 జూలై 1 వ తేదీనుండి,
సేవింగ్స్ బ్యాంక్ నిబంధనలకు లోబడి
సేవింగ్స్ బ్యాంక్ ఖాతా
నుండి
చెక్కుల ద్వారా సొమ్ము తీసే పద్ధతి
ప్రవేశపెట్టుచున్నామని ప్రకటింప వంతపడుచున్నారు
టి ఆర్ లాల్వాని,
జనరల్ మేనేజరు.

సమస్త జనుల ఉత్సాహమునకు
బాధపడు సహోదరీ మణులకు బుద్ధిమతి
ఆనందసుధ
15 రోజులకు 8 టా కు 3/-
స్త్రీసుధ
నెలకు 1 కు లం రు 4/-
శ్రీ పాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి
అన్ని మందుల షాపులలోను లభించును.

గొప్ప విక్రయం
జరుగుచున్నది
సెంటు మేరీస్ హాల్
ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1
6 రోజులు మాత్రం, 58 జూలై 1 నుండి
ప్రతిదినం ఉ॥ 9 నుండి మ॥ 1 వరకు, సా॥ 3 నుండి 7 వరకు
50,000 రకముల వస్త్రములు 24 షాపులవి
పురుషులకు స్త్రీలకు బిడ్డలకు తగిన వస్త్రములు
అతి చౌక ధరలు

రాకాపోషి పర్వత శిఖరారోహణ

రావల్పిండి(పాకిస్తాన్) జూన్ 29 పశ్చిమ పాకిస్తాన్‌లో కారాకరమ్ పర్వత శ్రేణిలోని రాకాపోషి పర్వత శిఖరాన్ని బ్రిటిష్ పాకిస్తాన్ల పర్వతారోహక వర్గం ఆరోహించినట్లు నేడు ఇక్కడ ప్రకటించారు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రూ.	పై
సంవత్సరిక చందా	28	00
3 మాసముల చందా	14	00
6 మాసముల చందా	7	00
నెల చందా	2	50

సచిత్ర వారపత్రిక
(ప్రకటనా ప్రతి బుధవారం)

సంవత్సర చందా	18	00
6 మాసముల చందా	6	50

భారతి
(సచిత్ర మాసపత్రిక)

సంవత్సర చందా	12	00
6 మాసముల చందా	6	00

(గమనిక: పోస్టుఖర్చులతో సహా)

కష్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరువారి ఆఫీసు పాండుచ్చేరి

పాండిచ్చేరి కస్టమ్స్‌హౌసు వద్ద బహిరంగ వేలములో 6-7-58 తేదీ ఉ॥ 10 గంటలకు కొయిలు చేయబడియే, స్వాధీనపరుచుకొన్నటియు సరకులు విక్రయింపబడును. ఈ సరకులో, సిల్కు వస్త్రములు, కాటన్ కలలు, 7 పీస్ క్లాత్ క్లేస్, మోటారు టైరర్లు, ఖాంసి మరియు ప్లాస్టిక్ తగ్గ రాజ గలవు. వివరములకు పాండుచ్చేరి, కస్టమ్స్ హౌస్‌లో విచారించవచ్చును DA: 478(కి)

కావలెను

శ్రీ వరలక్ష్మీ కృపాకటాక్షవిలాస్ ఫిలిం కేంద్రం యాజమాన్యమున, సికింద్రాబాదులో, తేది 7-58 తేదీనుండి, జనవరి నుండి, కిరీటంటాకీ మరియు స్కూలులలో పని చేయుటకు ఈ క్రింద పేర్కొనిన, ఉపాధ్యాయుల కొరకు కలరు. విద్యార్హతలు, ఎలిమెంటరీ, గవర్నమెంటు స్కూల ప్రకారం విద్యార్హతలు: అర్జీతనాలు, మార్కులతో సర్టిఫికెట్లతో, తరువాత 10-7-1958 తేదీలోగా దిగువ చిరునామాకు, పంపవలెను.

1. సెకండరీ గ్రేడ్ టీచర్ 1
2. గ్రేడ్ కి టీచర్ 1

డి. యల్ నరసింహారాజు,
ఎగిక్యూటివ్ ఆఫీసర్
కింగ్‌కోఠి దేవస్థానము, సికింద్రాబాద్

టెండరు నోటీసు

1-10-58 అగాయతం మాదు పంచ కర్చరుగల బరకు ఆంధ్ర రోడ్రియాలో గల జిల్లాబోర్డులకు గ్రామ పంచాయతీలకు లోకల్ ఫండ్ భారములకు అచ్చు వేసి సరఫరా చేయుటకు పిలువబడిన టెండర్లు 20-7-58 నాటి 4 గంటలలోపు యీ క్రింది సంతకము చేసిన వారికి చేరేలాగున పంపబడుతుంది.

2. ప్రతి టెండరుతో జత టెండరు నాణ్యత టెండరు ధరావతుకు గాను రు 250 లకు ట్రెజరీ రసీదుగాని రిజర్వుబ్యాంకు అఫ్ ఇండియా రసీదుగాని జతపరచి పంపవలెను. అలాగు లేని టెండర్లు స్వీకరింపబడవు.

3. కలెక్టరుకు జాస్యమైంటున్నూ అచ్చు వేయవలసిన పుస్తకాలు జాబితాలున్నూ యీ క్రింద సంతకము చేసిన వారి కార్యాలయములో 11 గంటలనుండి 3 గంటల వరకు పనిచేయు దినములలో యే రోజైనను చూడవచ్చును.

4. టెండరుదారు, భారములు పుస్తకములైన యెడల, ప్రతియొక్క పుస్తకమునకున్ను, విడిభారములైన ప్రతి వంద భారములకున్ను రేట్లు యివ్వవలయును. పదరు రేట్లు భారముల పుస్తకములను పుట్టుట, టెండింగు చేయుట మొదలు గాగల ఖర్చులతో కలిపి ఉండవలెను ప్రారంభములో గాని, తరువాతి గాని భారములలోని విషయములను పెట్టుకొనే నిల్వయుంచుటకు అదనపు రేట్లు కోరరాదు ప్యాకింగు చేసి పంపుటకు అవసరాలు ప్రత్యేకముగా నుదహరించ వలయును.

5. టెండర్లు బంగీకరించు అధికారము కర్మ మెంటు ఆరోగ్య, భూనిక పరిపాలనా శాఖ వారియందు యుండును టెండరు అంగీకరింపబడినట్లు నోటీసు యిచ్చిన వారము రోజుల లోపల అంగీకరింపబడిన టెండరుదారు కంట్రాక్టు నిబంధనలను ప్రక్రమముగా జరుపుటకు సెక్యూరిటీగ్రంద కోరిన ప్రకారము అర్థరు చేయబడిన రు 1500 లు విలువగల గవర్నమెంటు ప్రామిసరీనోటును డిపాజిట్టు చేసి అవసరమగు కంట్రాక్టు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను తరువాత వెంటనే పదరు భారములను అచ్చు వేయించి జిల్లాబోర్డులు, గ్రామపంచాయితీలు, మంపే ఇండెంట్ ప్రకారము సప్లయి చేయుటకు తగు ఏర్పాట్లు చేయవలయును.

6. అందజేయబడిన ఏడక్కటి టెండరు గాని, అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు కారణములు చెప్పబడవు

(సం) వి బి టాక్ ప్రభాకర్
ఎగ్జామినర్ ఆఫ్ ఎల్ ఎఫ్ ఎకౌంట్స్
ఆంధ్రప్రదేశ్
6 1-90 సైఫాబాద్, హైదరాబాద్ 4

ఆంధ్రవిశ్వ విద్యాలయం

గ్రంథాలయ నిర్వహణ డిప్లొమా-పరీక్షలు

వాల్తేరు, జూన్ 29: మే 1958 లో ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహించిన శ్రేణి లైబ్రరీ సైన్సు డిప్లొమా పరీక్ష ఫలితాలు:

మొత్తం పరీక్ష: 5 6 7 8 9 10 11 18.

గ్రూపు 'ఎ': 1 2 3 4 12
గ్రూపు 'బి': 1 2 4 12
గ్రూపు 'సి': ఎవ్వరూ లేరు

మంచిగంధపు శ్రీకృష్ణ మంటపం

రాష్ట్రపతికి బహూకృతి

హైదరాబాదు, జూన్ 29 తృతీయ అఖిలభారత మధ్యతరగతి మహాసభలకు ప్రారంభోత్సవం చేసిన తరువాత గౌ॥ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ కు ఉడిపిలోని శ్రీ కృష్ణదేవాలయపు ఎత్తిన గల మరచి గంధపు మంటపాన్ని రాష్ట్రపతికి బహూకరించారు

ఉపాధ్యాయోద్యమం నిమిత్తం ద్వైతమతి సిద్ధాంతాన్ని ప్రచారంచేసిన మేనూరు రాజ్యంలోని ఉడిపి ఈ స్థలం

ఈ సభికులంతా రాష్ట్రపతికి గల శ్రద్ధాసక్తులకు చిహ్నంగా ఈమంటపాన్ని స్వయముగా తీసుకొని తిరిగి రాష్ట్ర తిరిగి బహూకరించినట్లు శ్రీ కృష్ణ రాష్ట్ర మంత్రి అధిపతి శ్రీమతి విద్యా శ్రీకృష్ణశ్రేష్ఠులు తెల్పారు

డాక్టరు హెచ్. సయ్యద్ అలీ

లండన్‌కు ప్రయాణం

హైదరాబాదు, జూన్ 29 హైదరాబాదులోని రేడియో ఇన్‌సిట్యూట్ కౌన్సిలు అసోసియేట్ శ్రీ సూపరింటెండెంట్ డాక్టరు హెచ్ సయ్యద్ అలీ ఆరోగ్యశాఖ కౌన్సిలు కాంగ్రెసు 7 వ మహాసభలలో పాల్గొనుటకు రేపు లండన్‌కు బయలుదేరి వెళ్లారు ఈ మహాసభలు జూలై 7 నుండి జరుగు అని కౌన్సిలు వ్యాధి చికిత్సా విధానంలో గత రెండుయేడు సంవత్సరాలలో వచ్చిన ఆధునిక పద్ధతులను తెలుసుకొనుటకు ఈసభలకు హాజరు సయ్యద్ అలీ హైదరాబాదు సేవా సమితుల కు పంపిపోతారు.

కౌన్సిలు వ్యాధిని నిరోధించే ఐపోలియో వ్యక్తిగా చికిత్సచేసే పద్ధతులను తెలుసుకు వచ్చెందుకు బ్లైన్, హాక్ హోమ్ మ్యూనిచ్ బెల్జియమ్ తదితర ప్రాంతాలకు మహాజాతీయ వెళ్ళి వస్తారు.

పెదకారపాడు ఫీర్కా గ్రామోద్యోగుల వినతి

తెనాలి, జూలై 27: గ్రామ పంచాయతుల చేతిలోనున్నార్థిక ప్రభుత్వం పునరాలోచించాలనీ, అనంతరమే పంచ సిద్ధాంతాలను అమలు చేయాలనీ, బాడిజ్జ పంటలను ఎంతవి నీర్పరిలో వేసినది తెలుపవలసినదిగా రైతులకి ఆదేశించాలనీ ఇటీవల ఇక్కడ జరిగిన ఫీర్కా గ్రామోద్యోగుల మహాసభ తీర్మానించింది

మహాసభకు శ్రీ కల్లి రామిరెడ్డి అధ్యక్షత వహించారు శ్రీయుతులు ఎ. వి. సుబ్బారావు, ఎం తిరుపతి రావు గ్రామోద్యోగులకు, కార్యక్రమ జరుగుతున్న అన్యాయాలను వివరించారు

ప్రతిపాల ఫీర్కా గ్రామోద్యోగుల మహాసభకు ఏర్పాటుచేసి, వారి పనుల స్వయం పరిష్కారానికి శాంతియుత పద్ధతులతో కృషి చేయాలని తీర్మానించడమైంది

కడపజిల్లా క్షయరోగ నివారణ సంఘం

కడప, జూన్ 29 జిల్లా క్షయరోగ నివారణ సంఘం వార్షిక సర్వ సమావేశం ఇటీవల జిల్లాకలెక్టరు శ్రీ ఎ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది

సంఘ సంయుక్త కార్యదర్శి డా॥ ఆర్ ఎస్ రెడ్డి వార్షిక నివేదిక సమర్పించారు ఈ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి సంఘం తరుపున ఒక గోడెజ్ అల్మారాను బహూకరించినట్లు అయిన తెల్పారు క్షయవ్యాధి నివారణ కార్యక్రమాల కోసం అమ్మిన పతకాలవల్ల వచ్చిన డబ్బులో నూటికి 15 రూపాయలు వీధిగుల సహాయార్థం వినియోగించాలని రాష్ట్రసంఘం ఆదేశించిందనీ, జిల్లాసంఘం ఈ డబ్బును ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఎరిశోధనాలయం నిర్మాణానికి వినియోగించాలనీ విజ్ఞప్తిచేశారు జిల్లా ఆరోగ్యశాఖాధికారి డా॥ మహంతి తమ నివేదికలో ఎరిశోలనాలయానికి 2400 వచ్చిందని తెల్పారు హార్లిమెంటు ఎన్నికయిన శ్రీ కె రామిరెడ్డినీ, పత్రికా రచయిత శ్రీ వి ఆర్ గోపాలకృష్ణను జిల్లా క్షయ నివారణ సంఘ సభ్యులుగా కలెక్టరు నియమించారు

రాజంపేట, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రులలో క్షయరోగ వార్డులను నిర్మించేందుకు జిల్లాసంఘం అమోదం తెల్పి, ఇందుకు సంబంధించిన అంచనాలను తయారు చేయవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును కోరింది. స్వ వి

ఉత్పత్తినిబట్టి బోనస్

వివానాల ఫ్యాక్టరీ కార్మికులకు వీనస్ హామీ

బెంగుళూరు, జూన్ 21: హిందూస్థాన్ వివానాల కర్మాగార కార్మికులకు, ఉత్పత్తినిబట్టి బోనస్ యిచ్చే పథకం ఒకటానిని ప్రారంభిస్తామని, రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణ మీనన్ యిక్కడ పల్లడించారు 1957 58 ఆర్థికసంవత్సరానుంచి యీ పథకం అమలు జరుగుతుందని. వివానాల ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై పార్లమెంటులో ప్రసంగిస్తూ వీరు తెలిపారు

ఈ పథకం ప్రకారం, నెలకు రు 8 వందలకు లోపు వేతనం ఉంటే పనివారందరికీ, ఉత్పత్తినిబట్టి ఒకేవిధంగా బోనస్ లభిస్తుందన్నారు ఫ్యాక్టరీ నిర్వహించిన లక్ష్యంలో, 70, 79 శాతం మధ్య ఉత్పత్తి ఉన్నట్లయితే 60 రూపాయలు బోనస్ లభిస్తుంది ఉత్పత్తి 80 89 శాతంమధ్య ఉంటే రు 85; 90 99 శాతంమధ్య అయితే రు 110 లభిస్తుంది. నూటికి నూరుపాళ్లు అంతకంటే యింకా ఎక్కువకి గనుక ఉత్పత్తి వస్తే 144 రూపాయలు బోనస్ చెల్లించటం జరుగుతుంది. ప్రతి ఆరేళ్ల సంవత్సరాంతానికి యీబోనస్ను చెల్లిస్తారు 70 శాతంకంటే తక్కువగా ఉత్పత్తి అయినట్లయితే మామూలు బోనస్ పథకం వర్తించదు.

కిందటి సంవత్సరం, ఉత్పత్తి 70 శాతంకంటే కొంచెం హెచ్చుగా ఉన్నందువల్ల నెలకు రు 500 కంటే తక్కువ సంపాదించే పనివారందరికీ 60 రూపాయలు బోనసు లభిస్తుంది అని శ్రీ మీనన్ తెలియజేశారు ఈ పథకం ఫ్యాక్టరీలోని 11 వేలమంది పనివారిలో నూటికి 80 మందికి వర్తిస్తుంది. వీరికి యిప్పుడు హెచ్చు కరువు భత్యము, వసారాశాల్లో భోజనం, ఇంటిఅద్దె రాయితీ పనిచేసినందుకు కలభత్యము కార్మికులు ఉత్సాహంగా పనిచేయటానికి యిచ్చే బోనసు లభిస్తున్నాయి వీటి అన్నిటికీ కలిపి ఆదాయంలో 30 శాతం అదనంగా ఖర్చు అవుతున్నది.

రెండు మూడేళ్ల క్రితం కూడా యీ ఫ్యాక్టరీకి వచ్చినప్పుడు కార్మికులు కోరిన 18 కోరికలలో 17 అమలుపరిచామనీ, ఆ మిగిలిన దానిని ఇప్పుడు అంగీకరించామనీ శ్రీ కృష్ణ మీనన్ అన్నారు లాభాలను పంచి పంచుకు ఇచ్చే బోనస్‌ను హిందూస్థాన్ వివానాల ఫ్యాక్టరీ ఏ పరిశ్రమల్లో మా ఇవ్వడంటూ, ఇది ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేసు, లాభంతో పాటు ఉద్దేశ్యం లేకపోటమే ఇందుకు కారణమని వీరు వివరించారు దేశరక్షణలో పని పనిచేస్తున్న యీ పరిశ్రమకు ప్రజాక్షేమమే లాభమన్నారు

యరాజవాన్యంలో కార్మిక భాగస్వామ్యం

ఈ ఫ్యాక్టరీ లక్ష్యాన్ని అధిగమించటంద్వారా 144 రూపాయలు గరిష్ఠ బోనస్‌ను సంపాదించటానికి కార్మికులు తీవ్రంగా కృషిచేయగలరని అశిస్తున్నారు.

ఫ్యాక్టరీ యాజమాన్యంలో కార్మిక భాగస్వామ్యానికి వివానాల ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్ లాయిస్ చేసిన ప్రతిపాదనను ఉపసంహరించి, శ్రీ మీనన్ ఇంకా కొనసాగిస్తూ అన్నారు. "భాగస్వామ్యతతో కలిసికట్టుగా పనిచేసే కార్మికులు, ఉత్పత్తి ప్రధానమని గుర్తించినప్పుడు యాజమాన్యంలో భాగస్వామ్యమే యివ్వటానికి అభ్యంతరం ఉంటుంది మీ అధ్యక్షుడు అల్లాంటి బాధ్యతను వ్యక్తం చేసినందుకు అనందిస్తున్నాను ఈ ఫ్యాక్టరీలో నూటికి నూరుపాళ్ళు ఉత్పత్తి సాధించి ప్పుడు యీ అంశాన్ని గురించి పరిశీలిస్తాను లేకపోతే 144 రూపాయల బోనస్‌ను సాధించినప్పుడు 'ఫ్యాక్టరీ యజమాన్యంలో మమ్మల్నీ సూడా భాగస్వాములనియండి' అని గట్టిగా కోరటానికి మీకు అధికారం ఉంటుంది

కార్మిక భాగస్వామ్యాన్ని మాత్రప్రాయంగా మేము అంగీకరిస్తాము దానిని మీరే రూపొందిస్తే అప్పుడది స్వరూపంలో గొప్పదిగా నుంది ఈ జిల్లాలో ఏవిధమైన వరాలు కార్మిక వరమని ధనిక వరమని ఏవీలేవు మనం అంతా ఒకేవరం భారతీయుడ విడలం అని శ్రీ కృష్ణమీనన్ స్పష్టంచేశారు

విరు ఈ బోనస్‌విధానాన్ని ప్రకటించేసరికి అక్కడ సమావేశమైన ఏడు వేలమంది పైచిలుకు కార్మికులు జయధ్వనులు చేశారు

ఇటీవల యీ ఫ్యాక్టరీని కొంతకాలం మూసి వేయటాన్ని ప్రస్తావించి, అదొక దుస్సంఘటన అని అన్నారు 'ఏదైనా చిక్కుతటస్థిస్తే, మంత్రిగా నేను, జనరల్ మేనేజరు, ప్రభుత్వ ఆస్తులను రక్షించటం ప్రధాన కర్తవ్యం ఏమైనప్పటికీ అట్లా రక్షించి తీరుతాము' అని రక్షణమంత్రి చెప్పారు

'బెళగాంలో వివానాలను తయారుచేసే ఫ్యాక్టరీ యిదొక్కటే దేశాన్ని విమానాన్ని మీరు విస్మరించరాదు దేశరక్షణ మీ చేతుల్లోనే ఉన్నదని భావించి, బాధ్యతతో మెలగటం చాలా ముఖ్యం

దేశస్వాతంత్ర్యాన్ని కాపాడటానికి యిలాంటి బాధ్యతా భావన అవసరమని

ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పుడే ప్రపంచ శాంతికి నిర్దుష్టంగా ఏదైనా చేయగలుగుతాము' అని వీరు పేర్కొన్నారు

శాయశక్తులా కృషి చేస్తాను

శ్రీరామకృష్ణయ్య కృతజ్ఞత

కడప, జూన్ 30: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని రాష్ట్ర ఎగువ సభకు ఎన్నికైన సందర్భంలో ఈ నెల 25 న జరిగిన సన్మాన సభలో శ్రీ సింగరాజు రామకృష్ణయ్య అన్నారు శ్రీ వి సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో శ్రీ జి. వెంకటసుబ్బయ్య మాట్లాడారు సెండరీ ఉపాధ్యాయులకు ఉలీయు మైన ఉద్యమాన్ని రూపొందించవలసినఅవసరాన్ని వివరించారు

ఉపాధ్యాయుల వేతనాలను పెంచడంవంటి సౌకర్యాలను ఏర్పాటుచేసినా చెయ్యకపోయినా వారి ఆత్మగౌరవాన్ని కించపరచకుండా ఉద్యమాలను ఉపసంహరించడం అవసరమని శ్రీ జి వి సుబ్బయ్య అన్నారు.

శ్రీయుతులు మడర్నం సుబ్బరామశర్మ, నేదిడి కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ సింగరాజు రామకృష్ణయ్య అన్నారు

సర్కారుజిల్లాల పట్టభద్రులు శ్రీ ఎమ్ వి శాస్త్రి ప్రశంస

కాకినాడ, జూన్ 29: రాష్ట్ర ఎగువసభకు ఎన్నికైనందుకు సర్కారు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీలో పాల్గొన్న శ్రీ మోలుకుర వెంకటశాస్త్రి ఓటు ప్రకటన చేశారు ఈ నియోజకవర్గంలోని మొత్తం పోటీలో నూటికి 80 మంది పోటు చేయకుండా పోటీ స్వయంగా పోట్లు వేసేవారికి పోలింగు బెట్టు తీసుకుంటారని శాస్త్రి ప్రభుత్వం చేయగల్గిన పాలన చరయంద కోదని వివరించినవన్నారు ఇక పోటు ఇచ్చినా "అధికారంలో ఉన్నవారు ఇంతకంటే చక్కగా వ్యవహరించడం సాధ్యమేనని ఈ ఎన్నికలవల్ల తేలిందని ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలవారు పొలాలకాలేదనే నిజాలనను పోటించిన సందర్భాలకంటే ఉలం ఘించినవారిదాళ్ళే ఎక్కువ ఉన్నట్లున్నది ఈ నియోజకవర్గం నుండి పదిరోజులపాటు పర్యటించి ఎన్నికల సమయంలో ఉపయోగించిన ప్రజల వ్యక్తిగత పోరాటాలలో ఉత్తమ ప్రమాణాలు దృష్ట్యా - అటువంటి పద్ధతులను నిరాకరించి ఉంటే బాగుండేదని నిబంధన అనేది ఉన్నా ఉల్లంఘించే పద్ధతులు అవలంబించి ఈ నిబంధనను తీసివేసి, ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులను కూడా పాలుగొనే స్వేచ్ఛ ఇవ్వటం బాగుంటుందని శాసనసభ సభ్యులు అనిపిస్తోంది. కనీసం ఉపాధ్యాయులూ పట్టభద్రుల నియోజకవర్గాలనుంచి ప్రత్యేక నియోజకవర్గాలనైనా రాజకీయ వాగులప్రాబల్యమనుంచీ, అధికారుల ధనీకరణంనుంచీ దూరంగా ఉంచితే బాగుండేది"

శ్రీ తుమ్మలపల్లి వీరభద్ర రావుకు అభినందనలు

తెనాలి జూన్ 26: జాతీయ సంఘాల నియోజకవర్గం నుంచి ఎగువసభకు ఎన్నికైన శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావును అభినందించి నిమిత్తం, శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి అధ్యక్షతన సభజరిగింది

శ్రీ తోట సుబ్బారావు సభకు ప్రారంభించారు శ్రీ వి నరసింహారావు, శ్రీమతి డి. సత్యవతమ్మ శ్రీ వీరభద్ర రావు గారి అభిప్రాయాలను సూటిగా మాట్లాడారు పట్టణ కార్మిక సంఘం, మండల కాంగ్రెసు సంఘం అయినకు సభ్యులు పత్రాలు సమర్పించాయి సభానంతరం బంగారు వర్తక సంఘంవారు తేనీటివిందు ఏర్పాటు చేశారు శ్రీ ఎస్ వెంకటరత్నం వందన సమర్పణం చేశారు (స్వ వి)

సభలు - సమావేశాలు

ఒంగోలు: తాలూకా కాంగ్రెస్ సమ్మేళన కార్యకర్తల సమావేశం జూలై 6న ఒంగోలులో జరుగుతుంది.

రింపాడు

ఈ ఫ్యాక్టరీలో దేశంలోని అన్ని ప్రాంతాలవారు ఉన్నారనీ, వీరి అలవాట్లు ఆహార విహారాలు, జీతాలు వెందులేనివిషయాల్లో ఎలాంటి భేదాలున్నప్పటికీ, సీరగాంధీ ఉపదేశాన్ని శ్రీ మీనన్ తెలిపారు.

ఫ్యాక్టరీ కాలటంలోగానే మంత్రి ఎలాంటి సంకోచం లేకుండా, పనివారితో కలిసిదిగా మెలిగారు

భారత వైమానిక పరిశ్రమ జనరల్ తిమ్మయ్యా, నివాసకాళుకు చెందిన వైస్ మార్షల్ ఎ ఆర్ ఇంజనీర్, ప్రభృతులు యీ సమావేశంలో పాల్గొన్నారు

రక్షణ పామ్రాణి ఉత్పత్తిచేసే వారు, వినియోగదారుల అవసరాలను గమనించి, తమ ఉత్పత్తిప్రణాళికను రూపొందించుకోవాలని, భారత విద్యుచ్ఛక్తి పామ్రాణి, రక్షణశాఖ పాలకులకు వ్యవస్థ కుచెందిన ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ కృష్ణమీనన్ చెప్పారు

రాష్ట్ర వార్తలు

గుంటూరు

జిల్లావిద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులు కొంపల్లి బ్రహ్మానందరావు అధ్యక్షతన బ్రాడీపేట గోరీలయంలో విద్యార్థి కాంగ్రెసు పక్ష్యులు బుధవారం సమావేశమై జిల్లా కాంగ్రెసు అభ్యర్థులైన శ్రేయుతులు వనిగల్ల సత్యనారాయణ, బోలా అదినారాయణ రాష్ట్ర ఎగువసభకు ఎన్నికైనందుకు వారిని అభినందిస్తూ తీర్మానించారు. మరొక తీర్మానములో కొంతకాలం గుంటూరు ఎటగలలో విలేఖరిగా పనిచేసిన శ్రీ కె వెంకట్రామన్ అకాలమరణానికి విచారం ప్రకటించారు.

రేపల్లె

రేపల్లె బోరు పుస్తక పాఠశాల పూర్వవిద్యార్థి సంఘ వార్షికోత్సవం పురస్కారాల ఆధ్యక్షుడు శ్రీ గొల్లపూడి విజయరామయ్య అధ్యక్షతన జరిగింది శ్రీ మండవ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరిపారు శ్రీ కొండూరి నీలకంఠరావు అధ్యక్షతన జరిగిన సభలో అవిముక్తేశ్వరి పంపు పుస్తకాలకు పురస్కారాలు అధ్యక్షుల

భారతీయ ఐక్యత కు హైందవ విజ్ఞానం ప్రతిబింబం

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రసంగం

హైదరాబాదు, జూన్ 29 వేదాలలో వేళ్లుపోసుకుని, పెంపొంది పరివ్యాప్తం చెందిన హైందవ విజ్ఞానంలోనే భారతీయుల ఐక్యత ప్రతిబింబిసుందని అఖిలభారత మధ్వ తత్వ తృతీయ మహాసమ్మేళనానికి ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ అన్నారు

ప్రారంభోపన్యాసంలో రాష్ట్రపతి ఇంకా ఇట్లా చెప్పారు "పరిక్రమ ప్రవాహంలో వచ్చిన ఎన్ని ఎగుడు దిగుళ్లు వచ్చినా, అందరినీ సమైక్యం చేసుకువచ్చే ప్రశాంతి శక్తిగా వేద విజ్ఞానం ఉంటూ వచ్చింది"

"వేదాంతి విజ్ఞానంలో ముఖ్యంగా శ్రీ మధ్వాచార్యుని ద్వైత దర్శనంతో నా పరిజ్ఞానం పరిమితంకనుక ఈ సభను ప్రారంభించే అర్హత నాకు గానీ, నాకు ఎంతవరకూ ఉన్నదో నాకు తెలియదు కానీ ఇక్కడికి వచ్చినందుకు చాలా సంతోషపడుతున్నాను విశాల హృదయులు కనుక నే ఈ సభను ప్రారంభించడానికి సమర్థులైన పెద్దలు నన్ను ఆహ్వానించారని అనుకొంటున్నాను ఇంతమంది ప్రముఖ పండితులూ, ఆచార్యులు ఎదుటకు వచ్చి నందుకు నా మాటకు నాకు చాలా సంతోషంగా ఉన్నది"

"మనదేశంలోని గొప్పతత్వవేత్తలూ మేధాశక్తి సంపన్నులూ గుర్తువచ్చినప్పుడల్లా వారి విషయ వివరణాశక్తి, మేధాశక్తి, తదితర విశేషశక్తులు నాకు ఆశ్చర్యం కలిగిస్తూంటాయి సత్యమని వారు నమ్మిన దానిపట్ల వారికుగల ప్రగాఢ విశ్వాసమూ, వాటిని వారు వివరించే తీరూ ఆశ్చర్యం కలిగిస్తాయి వివిధ కక్షులనూ వాటి అవధులనూ పరిశోధించి అదరణయుక్తంగా శాస్త్రీయంగా ఆయా పరిశోధనలకు సిద్ధాంతిరూపం ఇవ్వడం వేదయుగంనుంచీ, నేటివరకూ భారతీయ తత్వవేత్తల గొప్ప లక్షణాలుగా ఉంటున్నవి"

"అంతిపాండిత్యం లేని మామూలుమనిషిగా, మన వారసత్వంలో శ్రేదాసక్తులు గల వ్యక్తిగా శాస్త్రాలనుంచి ఒక మాత్రంగానీ, శ్లోకంగానీ స్మరించినప్పుడలా ఎంతో ఆనందమనుభవించి, మానవజైవానికీ, సత్యాన్వేషణకీ మనకు ఎంతో సహాయపడుతుందన్న అనుభూతిని పొందుతాను మానవుని అంతరీక్షణపరిజ్ఞానంలో వారి విజ్ఞానవిశేషం-వారి కొన్ని పుస్తకాలను చదివినప్పుడు మనకు ఆశ్చర్యం కలిగించి -అధునికులే ఆయా సంగతులను మనకు చెపుతున్నటు అనిపిస్తుంది."

"మనుషులకు కనిపించే విషయాలన్నీ అటూ ఉండగా, మానవుని ప్రధాన లక్షణాలనూ, సత్యాన్నీ వారు గ్రహించిందడమే దీనికి కారణం అని అనుకుంటాను. అందుచేతనే వారసత్వంగా మనకు లభించిన విజ్ఞానసంపద అనేక సందర్భాలలో విశ్వాత్మక మైనదనే కాక, తరతరాల వారిని ఉత్తేజితులను చేసేదిగాకూడా ఉంటున్నదని ఋజువవుతోంది. ముఖ్యంగా మన సాహిత్యం, మనశాస్త్రవిజ్ఞానంలాంటి మన్నీ వేదసాహిత్యాలలోనూ ఆ తరువాతి వచ్చిన సాహిత్యంలోనూ చేర్చుకోవలసున్నవి"

"వేదాంత సిద్ధాంతాలకూ, తర్కశాస్త్రానికీ భారతదేశం ప్రసిద్ధిచెందింది వీటినిచూచి మనం గర్వపడడంలో తప్పేమీలేదు ఈ విజ్ఞానంలో 18 వ శతాబ్దంలో పాశ్చాత్యులకు పరిచయమేర్పడినా బిలోహ వైజ్ఞానిక రంగంలో వేదసంచలనం వచ్చింది ఒక గొప్ప జర్మన్ తత్వవేత్త ఉపనిషత్తు అనువాదం ఒకటి చదివి అందులోని అంశాలతో తానుసేర్చిన ప్రపంచ విజ్ఞానమంతా పరిత్యాగదని అన్నాడట ఇదేవిధంగా ఇంకా అనేకమంది ప్రముఖ పండితులూ, తత్వవేత్తలూ భారతీయ తత్వసిద్ధాంతాలను గురించి వాటిని రూపొందినవారిని గురించి అన్నారు"

"అటువంటి గొప్ప తాత్వికులలో నిస్సందేహంగా శ్రీ మధ్వాచార్యులొకరు 14 వ శతాబ్దం వారిలో గొప్పపండితుడు తిప్పళ్లకి గలవాడు భారతీయ తత్వసిద్ధాంతానికి కొత్త రూపమిచ్చారు మధ్వాచార్యుని తత్వసిద్ధాంతానికి చెందినవాడను కాదు నేను అయినా, జ్ఞానప్రియులందరినీ ఆకర్షించేటట్టు శ్రీ మధ్వాచార్యుడు చేసిన కొన్ని ప్రబోధాలను విస్మరించడం సాధ్యంకాదు"

"ఇంకాకే అన్నట్టు హైందవ విజ్ఞానం భారతీయవిజ్ఞానం వేదాలలో చేళ్లు పోసుకున్నది ఆ పరిజ్ఞానం వ్యాప్తిలో భారతీయుల ఐక్యత ప్రతిబింబిస్తుంది మన ఆలోచనలను రూపొందించి ప్రజల దైనందిన అలవాటుపడ్డి తత్వేటంతగా ఈ పరిజ్ఞానం పెంపొందిది చరిత్ర ప్రవాహంలో ఎన్ని ఎగుడు దిగుళ్ళువచ్చినా, ఈ పరిజ్ఞానము, దాని ఆధారంగా రూపొందిన భక్తిభావమూ మనకాత్మిక సిద్ధాంతాలను పటిష్టంగా చేసి ప్రజలను కాపాడుతూ వచ్చినవి"

సభకు అధ్యక్షత వహిస్తూ బీహారు మాజీ గవర్నరు శ్రీ ఆర్ ఆర్ దివాకర్ ఇట్లా అన్నారు "పెద్ద ప్రవాహం మాదిరిగా ప్రజల హృదయాలలోకి ప్రవేశిస్తున్న పదార్థ తాత్వికతను ఎదుర్కొడానికి అన్ని తాత్విక దృక్పథాలవారూ సమైక్యంగా కృషిచేసే తప్ప అసలు ఏ అధ్యాత్మిక మతానికీ కూడా అవకాశం లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది కనుక అధ్యాత్మిక విలువలకు ప్రాముఖ్య మిచ్చే వారందరితోనూ కలిసి పనిచేసే సంగతిని వివిధ మతాల ప్రధానాధికారులూ ఆలోచించటం అవసరం"

ఆ తరువాతి నేటి ప్రపంచ సంగతి సందర్భాలను వివరించి పైకి ఎంతో పరస్పర విరుద్ధంగా కనిపించినా, మనుషులు ఆత్మజ్ఞానం సహకారంతో చెప్పిన సత్యం వెలుపుకే ప్రాథమిక శాస్త్రవిజ్ఞాన ఎరిశోధనలు ప్రపంచాన్ని తీసుకు వెళుతున్నవని శ్రీ దివాకర్ అన్నారు

వేదో ఒకవరం ఆరోగ్యమన్నతి సంగతిని దృష్టిలో పెట్టుకొని ఆలోచించరాదని మొత్తం దేశమంతటి అభ్యున్నతినే దృష్టిలో పెటుకొని ఆలోచించాలని శ్రీ దివాకర్ అన్నారు పార్టీల మాదిరిగా పెద పెద్ద విధులను ఏర్పాటుచేసి వాణిజ్య పారిశ్రామిక కేంద్రాలను నిర్వహిస్తే ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు నేమో నన్నారు

సభికులకు శ్రీ కృష్ణాచార్య కోషే స్వాగతం చెప్పారు

హైదరాబాదు నగర పాలక సంఘం

జూలై 9 న అధ్యక్షుని ఎన్నిక

హైదరాబాదు, జూన్ 30 హైదరాబాదు నగరపాలక సంఘం అధ్యక్షుని ఎన్నిక జూలై 9 న జరుగుతుంది అధ్యక్షుపదానికి శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ నూ ఉపాధ్యక్ష పదవికి శ్రీ లోడీఖాన్‌నూ నిలబెటాలని నగర పాలక కాంగ్రెసు పక్షం శనివారం సమావేశంలో నిర్ణయించింది. నగర పాలక సంఘం అధ్యక్షుపదవికి అభ్యర్థిని నిర్ణయించే సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని ప్రాంతీ కాంగ్రెసు నాయకులలో కొందరు కలుసుకుని మాట్లాడారు అంతరంగిక వ్యవహారాల శాఖమంత్రి శ్రీ కె విరంగారెడ్డి, నీటి పారుదల సౌకర్యాల శాఖ మంత్రి శ్రీ జె వి నరసింగరావు ప్రణాళికల శాఖ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుతో ఈ సమస్యపై ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు

జపాన్‌లో నీళ్లకై రైతులకొట్లాట

పలువురికి గాయాలు

టోక్యో, జూన్ 29 కేంద్ర జపాన్‌లోని కాకాగవాసి నీళ్ళ కోసం 1500 మంది రైతులు తమలో తాము కొట్లాడు కొంటుండగా పోలీసులు కల్పించుకొని, ముందు లాఠీ ప్రయోగం, తరువాత కాల్పు జాయు ప్రయోగం చేశారు చాలా మంది గాయపడి ఉండవచ్చు, వివరాలు తెలియలేదని పోలీసులు అన్నారు

శ్రీకం 24 గంటలలో జరిగిన రెండవ కొట్లాట ఇది శ్రీకం రాత్రి వరికి అటువైపు ఇటువైపు ఉన్న రెండు తెగల రైతులు, వరినీళ్లి కోసం దొమ్మీ ప్రారంభించారు కాని ఇంతలోనే పోలీసులు వచ్చి ఎవరికీ అట్టే దెబ్బలు తగులకముందే పద్దుబాటుచేశారు. అనావృష్టికి గురియైన కేంద్ర జపాన్‌లో చాలాచోట్ల ఇదే మాదిరిగా రైతులు నీళ్ళకోసం తమలో తాము దెబ్బలాడుకొంటున్నట్టు వార్తలు వస్తున్నాయి.

కాకేల్లిగూడెంతాలూకా తోకలపల్లి గ్రామంలో నిర్మించిన సర్దార్ దండు నారాయణరాజు గ్రామాలయానికి ఇటీవల శ్రీ బి ఎస్ మూర్తి ప్రారంభోత్సవం జరిపారు కాసాపభ్యుడు శ్రీ సి వి పి మూర్తిరాజు, శ్రీ జి వెంకన్న ఆయనకు పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు

తోకలపల్లి గ్రామంలో ఇటీవల హరిజన రచయితల సమావేశం జరిగింది. ఈ సందర్భంలో భీమడోలు అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ సి బాలకృష్ణ, కాసాపభ్యుడు శ్రీ సి వి పి మూర్తిరాజు సమక్షంలో శ్రీ బి ఎస్ మూర్తికి కృతి సమర్పణం చేశారు

నాగార్జున సాగరం ప్రాజెక్టు నిర్మాణం

వివిధ దశలమధ్య ఆలస్యం కూడదని వినతి

సెలూరు జూన్ 28 నాగార్జున సాగరం ప్రాజెక్టు నిర్మాణంలో వివిధ దశల మధ్య కాలయాపన చేయరాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలసి ఈవిషయంలో విస్పష్టమైన ప్రకటన చెయ్యాలనీ జిల్లాపోలీసు పార్టీ కార్యవర్గం ఇటీవలజిల్లాలో సమావేశమై విజ్ఞప్తిచేసింది

సమావేశానికి శ్రీ గణపరాజా రామరెడ్డి అధ్యక్షతవహించారు

ఆకాశవీధుల్లో ఈ జిల్లాలోని మెటాలూకాలలో పంటలు దెబ్బతిన్నాయనీ ఈ పరిస్థితులలో రైతులపై కొత్తగా విధించిన పన్నులను రద్దు చెయ్యాలనీ ఈ సంస్థ సభ్యులకు శిక్షణ ఇవ్వాలనీ సమావేశం కోరింది ఆత్మకూర్, దొంతినూలు గ్రామాలలో అగ్నిప్రమాదబాధితులకు ప్రభుత్వం వెంటనే తగు సహాయం చెయ్యాలనీ, గుడూరు పురపాలక సంఘ కార్మికులకు లారీలపై మంచినీరు సరఫరా చెయ్యాలని కూడా కార్యవర్గం అర్థించింది

బాటిరాజు శ్రీ పవని శ్రీధర రావు అధ్యక్షతను జరిగిన భిలో సందిపాడు నియోజకవర్గం సోషలిస్టుపార్టి కార్యకర్తలనికి దిగువ సభ్యులుఎన్నికయ్యారు కార్యదర్శి శ్రీ గణపం రాజారామరెడి కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు ఆర్ రామసుబ్బారెడి బి నరసింహారావు కె పాంబిరెడ్డి జె నరసయ్య షేక్ బాషా షేక్ భాజామియా జిల్లా సంఘ సభ్యుడుగా శ్రీ మూరం అమ్మిరెడ్డి ఎన్నికయ్యారు

శ్రీ శంకరాచార్యుల వారిచే అభిషేకం

మానవ క్షేమం కోసం

మగురై జూన్ 29 కృంగేరీ పీఠాధిపతులవారు శ్రీ శంకరాచార్యులవారు విన్న పళనిలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజ అభిషేకం జరిపారు అనేకమంది భక్తులు యీ పూజాభిషేకాలను దర్శించారు

శ్రీ శంకరాచార్యులవారు మానవ కళ్యాణంకోసం సుదూర దేశాలలో స్వామివారికి యీ ప్రత్యేకపూజా పునస్కారాలు చేశారు

శ్రీ జె భూపాల్

తూర్పుదేశాల పర్యటన

గుంటూరు, జూన్ 27 జపాన్‌సహితతర తూర్పు దేశాలలోను భారీ పరిశ్రమల కుటీర పరిశ్రమల అభివృద్ధిని చూచి ఆశాలకు ఇనుము మాంగనీసు మొదలైన ఖనిజాలను ఎగుమతి చేయటానికి గల అవకాశాలను పరిశీలించటానికి శ్రీ బజరంగ్ జనవార మిల్లు యజమాని శ్రీ జె భూపాల్ జూలై 1 వ తేదీన ప్రయాణమై వెడుతున్నారు

వీరు ఈ దేశాలలో పరువారాలపాటు పర్యటిస్తారు 1955 లో వీరు భారతి వాణిజ్య ప్రతినిధివర్గ సభ్యుడుగా టోక్యోలో జరిగిన అంతర్జాతీయ వాణిజ్యమండలి మహాసభకు హాజరై, తూర్పు దేశాలలో విరివిగా పర్యటించారు (స్వ వి)

జూన్‌లో సమావేశమయినది

"తూర్పుగోదావరి నెల్లూరు జిల్లాలలో ఇరిగేషన్ పథకాలు ఉన్నవి కానీ అని క్రమంగా పని చెయ్యడంలేదు"

తాలూకాలలో ఇరిగేషన్ పథకాల సంఘాలను ఏర్పాటుచేసే ఉద్దేశంలేదని శ్రీ ఎమ్ సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు

కాగా సభ్యులతో నూ, పార్లమెంటు సభ్యులతో నూ అధికారులతో నూ, ఏడాదికొకసారి జరిగే సమావేశాలు ప్రయోజనకరంగా కనిపించినవని శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు

జిల్లాలలో 'ఇరిగేషన్' సలహా సంఘాలు

ఏర్పాటుచేయాలని ఉత్తరువు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 30 ఆయా జిల్లాలకు సంబంధించిన సమస్యలను చర్చించేందుకు జిల్లాలలో 'ఇరిగేషన్' సలహా సంఘాలను ఏర్పాటుచెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇవాళ్ళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో నీటిపారుదల సౌకర్యాలశాఖ మంత్రి శ్రీ జె వి నరసింగరావు చెప్పారు

జిల్లాకొక ఇరిగేషన్ సలహా సంఘాన్ని ఏర్పాటుచెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది తమసుగుంగా ఉత్తరువులను కిందటి సంవత్సరం నవంబరు 14వ ప్రభుత్వం జారీ సిందని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ప్రశ్నకు నీటి పారుదల సౌకర్యాలశాఖ మంత్రి శ్రీ జె వి నరసింగరావు సమాధానం చెప్పారు

శ్రీ విశ్వేశ్వరరావు: అన్ని జిల్లాలలోనూ ఈ సలహా సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేయించిందా?

మంత్రి ప్రతిపాదనలను పంపిందవలసినదిగా జిలా అధికారులను కోరాము కొందరు కొన్ని ప్రతిపాదనలను పంపించారు అని పరిశీలనలో ఉన్నవి

ప్రశ్న ఈ సమస్య సందర్భంలో ప్రభుత్వం జిల్లా కలెక్టరులను సంప్రదిస్తుందా? లేక పబ్లిక్ వర్క్సు శాఖ అధికారులను సంప్రదిస్తారా?

మంత్రి: కలెక్టరునూ, సూపరింటెండింగ్ ఇంజనీరునూకూడా ప్రభుత్వం సంప్రదిస్తుంది

శ్రీ ఎమ్ వాగిరెడ్డి ఈ సంఘాలలో ప్రతిపక్షాల సభ్యులకు ప్రభుత్వం ప్రాతినిధ్యం ఇస్తుందా?

జ జిల్లా అధికారుల ప్రతిపాదనలను పరిశీలిస్తాము వీలైనంతవరకూ వాటిని అమలు జరుపుతాము

శ్రీ పుర్రుంబాక శ్రీరాములు ఇరిగేషన్ సంఘాలనూ, ఇరిగేషన్ సలహా సంఘాలనూకూడా ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తుందా?

మంత్రి ఆ రెండురకాల సంఘాలకూ బగులు ఇరిగేషన్ సలహా సంఘాలను ఏర్పాటుచెయ్యాలని ప్రభుత్వం సంకల్పం

ప్రశ్న: ఈ సంఘాలు జిల్లాలమటుకే నా? రాష్ట్రం అంతటికీ సంబంధించిన వ్యవహారాలుకూడా ఈ సంఘాలు చూస్తవా?

జ: ప్రస్తుతానికి జిల్లాల వరకే నీటి పారుదల సౌకర్యాలూ, రెండవపంటకు నీళ్ళుసప్లయి చేయించడం, ఆయకటు స్థిరీకరణ, ప్రాజెక్టుల నిర్మాణంలో ఖర్చులను తగించటం వంటి వ్యవహారాలను ఈ సంఘాలు పరిశీలి సవని మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు

డెల్టాప్రాంతంలో ఇరిగేషన్ సలహా సంఘాలు

డెల్టా ప్రాంతంలోని ఇరిగేషన్ సలహా సంఘాలు సక్రమంగా పని చెయ్యడంలేదని శ్రీ వి విశ్వేశ్వరరావు అడిగిన మరొక ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు సమావేశాలకు హాజరు కావాలనే శ్రద్ధ సభ్యులు చూపించడంలేదు సమావేశాలలో పరిశీలించవలసిన అంశాలను పంపించడంలేదని మంత్రి అన్నారు ఇంకా ఇట్లా చెప్పారు "పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సలహా సంఘం ఉన్నది సలుగురు కొత్త సభ్యులతో నూ ఇందరు పాత సభ్యులతో నూ కలిసి సంవత్సరం మే 7 వ ఆ సంఘాన్ని పునర్నిర్మించిన తరువాతనే అది కొంత పని చేసింది

'భారతదేశానికి ప్రజాస్వామ్యమూ సామ్యవాదమూ ద్విముఖాలు'

మంత్రి శ్రీ బసవరాజు ప్రసంగం

కర్నూలు, జూన్ 30 ఒకే ఒక నాణెముకు రెండు ముఖాల మాదిరిగా భారతదేశానికి ప్రజాస్వామ్యమూ, సామ్యవాదమూ కనిపిస్తున్నవని ప్రణాళికలశాఖ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు అన్నారు

విద్య, పారిశ్రామికవిద్య, వైద్యం ఆరోగ్యం కొండజాతుల సంక్షేమం శాఖల ఉద్యోగుల పదస్సును ప్రారంభిస్తూ ప్రజాస్వామికపద్ధతులలో దేశంలో పోలీసుసమాజవ్యవస్థను రూపొందించే కృషిలో పందవర్షి ప్రణాళిక ఒకభాగమని మంత్రి శ్రీ బసవరాజు చెప్పారు రెండవ పంచవర్షి ప్రణాళికలోని విద్య, వైద్యం, ఆరోగ్యం విద్యాపోకర్యాల అభివృద్ధిపథకాలను అమలు జరపడంలో రాగలచిక్కులను మంత్రి ప్రస్తావించి, కార్యకర్తలు ఎగుడొగుడు చిక్కులకు పరిష్కారమార్గాలను ఈ పదస్సు రూపొందిస్తుందనిఆశిస్తున్నామన్నారు

ఎతినిధులకు ఆరోగ్యశాఖ డైరెక్టరు డాక్టరు జి సి సుదర్శనం నాయుడు స్వాగతం చెప్పారు సమాజాభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలను వివరించారు.

అబ్బాస్ విడుదల మళ్లీ అరెస్టు

కాశ్మీర్ విమోచనోద్యమం ఆఖరైనట్లే

లాహోరు, జూన్ 29

కాశ్మీర్ విమోచనోద్యమ నాయకుడైన గులాం అబ్బాస్‌ను ఈ ఉదయం రావల్పిండి సెంట్రల్ జైలునుంచి విడుదల చేశారు కాని యుద్ధవిరమణ సరిహద్దు దాటడంకోసం బయలుదేరేవరికి వచ్చిమ పాకిస్తాన్, ఆజాద్ కాశ్మీర్ సరిహద్దువద్ద ఈ సాయంత్రం మళ్ళీ పోలీసులు అరెస్టుచేసి రావల్పిండికి తీసుకొనివెళ్లారు

కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దు అతిక్రమించే కొలి వలంటీర్ జటుకు నాయకత్వం వహించాలని బయలుదేరగా, మొదటో రావల్పిండిలోనే పశ్చిమపాకిస్తాన్ పోలీసులు అధికారుల క్రితం శుక్రవారంనాడు అబ్బాస్‌ను అరెసుచేశారు

కరాచీ నాయకులు ముగురు ఈ ఉదయం పాకిస్తాన్ ప్రధానమంత్రి ఫిరోజ్ ఖాన్ నూన్‌ను కలుసుకొని అబ్బాస్‌ను విడుదల చేయించవలసిందిగా కోరగా, శ్రీ ఫిరోజ్ ఖాన్ నూన్ ఈ సంగతి పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ ఖిజిల్ బాష్‌కు తెలిపి అబ్బాస్‌ను వదలిపెటాలని సలహా ఇచ్చారు ఆ సలహాప్రకారం, పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ఉదయం అబ్బాస్‌ను జైలునుంచి విడుదలచేసింది

విడుదలైన తరువాత, యుద్ధవిరమణ సరిహద్దు అతిక్రమించేందుకు అబ్బాస్, ముజఫరాబాద్‌కు బయలుదేరగా, ఎల్లిమ పాకిస్తాన్ ఆజాద్ కాశ్మీర్ సరిహద్దులు కలిసేచోట పోలీసులు తన్ని పట్టి తీసుకొని వెళ్లారు

రావల్పిండినుంచి ముజఫరాబాదుకు బయలుదేరబోయే ముందు అబ్బాస్ "యుద్ధవిరమణ సరిహద్దును అతిక్రమించాలనే నా నిశ్చయాన్ని సాధించడానికి వెడుతున్నానే కొలం గడిచిన కొద్దీ దీనికి పవిత్రత లభిస్తోంది" అన్నారు

"మేము ప్రారంభించిన ఈ ఉద్యమం మేము నిర్వహించితీరవలసిన పవిత్ర ధర్మంగా తయారైంది ఆజాద్ కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దు అతిక్రమించాలంటే, ఈలోగా దాటవలసిన యుద్ధవిరమణ సరిహద్దు ఇంకోటి ఉంది పాకిస్తాన్ ప్రభుత్వం కల్పిస్తున్న అడ్డంకులే ఆనరిహద్దు, అనికూడా అబ్బాస్ అన్నారు

ఉద్యమం దాదాపు ఆఖరైనట్లే

పెలరోజులు నానా ఆర్భాటం చేసి గులాం అబ్బాస్ ప్రారంభించిన కాశ్మీర్ విమోచనోద్యమం, నిన్న తొలిజట్టు యుద్ధవిరమణ సరిహద్దు ఎమీఎంద లేకపోవడంతో-దాదాపు ఆఖరైపోయినట్లేకనిపిస్తోందని, ఆజాద్ కాశ్మీర్ రాజధాని ముజఫరాబాదు నుంచి వార్త అందింది అబ్బాస్ ఉద్యమం తొలిజట్టు వలంటీర్లు, నిన్న యుద్ధ రమణ సరిహద్దు ఉల్లంఘించాలని వెళ్ళగానే పోలీసుల లాఠీ దెబ్బలకు ఆగలేక ఎక్కడివాళ్లు అక్కడ చెల్లా చెదరిపోయారు

అసలు ఉద్యమాన్ని రేపింది పాకిస్తానే

కథ అడ్డంతిరగ్గానే వైఖరి మార్చుకొంది

శ్రీనగర్, జూన్ 29

చౌదరి గులాం అబ్బాస్ తలపెటిన కాశ్మీర్ విమోచనోద్యమాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం, అదిలా నుండడమే గాక అబ్బాస్‌కు కాలసిందు మద్దతుకూడా ఇచ్చింది అయితే ఆజాద్ కాశ్మీరీలు ఎదురు తిరిగానే ధోరణి మార్చుకొని ఈ ఉద్యమంలో తనకు సంబంధం లేదంటూ ఇప్పుడువటిస్తోంది" అని కాశ్మీర్ రాజకీయవర్గాలవారు అన్నారు

"కాశ్మీర్ విమోచనమ్ము ఈ పాటకం ఆడటానికి అబ్బాస్‌ను సూత్రధారిని చేసింది పాకిస్తాన్ ప్రభుత్వమే అయితే ఆజాద్ కాశ్మీరీలు ఇందుకు ప్రతికూలంగా ఉన్నారని తెలియగానే, ఉద్యమాన్ని ఆపడానికి పాకిస్తాన్ ప్రభుత్వం తంటాలు పడవలసి వచ్చింది అబ్బాస్‌ను అరెసుచేయడం ఆతరువాత విడుదలచేసి మళ్లీ నిర్బంధించడం, ఇదంతా ఈ విమోచనోద్యమంలో పాకిస్తాన్ ప్రభుత్వానికేమీ సంబంధం లేదన్నటు ప్రపంచాన్ని మోసం చేయడానికి చేసినవనే'

'ఎన్నికల కోసం ఆందోళన చేసూ ఉన్న ప్రజలదృష్టి మరల్చేందుకు కాశ్మీర్ లో తుడ్ ఉత్సవాలను పాడుచేసేందుకు కాశ్మీరులో యాత్రికులకోసం వచ్చిన్నం చేయాలని అబ్బాస్ ఉద్యమాన్ని ఆదిలో పాకిస్తాన్ ప్రభుత్వం రేపింది కానిక్షణమాత్రం తిరిగింది నాటకంలా తలపెటిన ఉద్యమం విఫలం కావడంతో, వారి ఊహలన్నీ తలక్రిందులు పోయాయి" అని ఈ వర్గాలవారు వ్యాఖ్యానించారు.

మానుకోట పంచాయతీ సమితి

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 30 మానుకోట ప్రాంతి పంచాయతీ సమితికి రేపు సాయంకాలం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు

బచ్చన్నపేట ప్రాంతి పంచాయతీ సమితికి ప్రణాళికల శాఖ మంత్రి శ్రీ పల్లూరి బసవరాజు ప్రారంభోత్సవం చేశారు

పటాన్ చెరువు ప్రాంతి పంచాయతీ సమితికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు

లక్ష్మీపేట్ పేట ప్రాంతి పంచాయతీ సమితికి మంత్రి శ్రీ కె వి నరసింగరావు ప్రారంభోత్సవం చేస్తారు

మెడ్చల్ ప్రాంతి పంచాయతీ సమితికి అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె వి రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు

నాజీపేడు ప్రాంత పంచాయతీ సమితికి మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి కదిరి తాలూకాలో పంచాయతీ సమితికి విద్యాశాఖ మంత్రి శ్రీ పటాభి రామారావు ప్రారంభోత్సవం చేస్తారు

ఉద్యోగుల వేతనాల విచారణ సంఘం

జూలై 8 న సమావేశం

హైదరాబాదు, జూన్ 30 రాష్ట్రంలోని వాన్‌గార్డు ఉద్యోగులప్రస్తుత వేతనాలస్థితినీ, ఉద్యోగస్థితులనూ పరిశీలించి తగు సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం నియమించినసంఘం మొదటిసారిగా జూలై 8 వ సమావేశ మవుతుంది ఈ సంఘానికి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షుడు

ఒరిస్సా కౌలుదారుల సహాయచట్టం అమలు

కటక్, జూన్ 30 ఒరిస్సా కౌలుదారుల సహాయచట్టం (1955) అమలులో ఉంచే కాలపరిమితిని 1958 డిసెంబరు 31 వ తేదీవరకు పొడిగిస్తూ ఒరిస్సా గవర్నరు ఈ వేళ ఒక ఆర్డినెన్సు జారీచేశారు

పొదుపు ద్వారానే ఉజ్జ్వలభవిష్యత్తు!

జీతాల రోజునే మీరు పొదుపు చేయండి

చిన్నమొత్తాల సెక్యూరిటీల రూపంలో దాచుకోండి

D.A. 58/88

టెండరు నోటీసు

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా, కొమరగిరిపట్నం పంచాయతీకి కొలవలసిన ఆర్ సీ సిమెంటు స్లాబులు పోయిలు ప్లేటు పప్లయిచేయుటకు 8 7 1958 నేది పా॥ 4 గంటల వరకు సీల్డు టెండర్లు పంచాయితి ఎగ్జిక్యూటివు ఆఫీసు దువారిచే తీసికొనబడును. అదే తారీఖున పా॥ 4.30 గంటలకు టెండర్లు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

కట్టవలసిన డిపాజిట్టు రు 50/

యమ్ యమ్ డి. నూరుదీన్,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

ప్రకటన

శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి, దేవస్థానం యాజమాన్యమున సింహాచలములో 22-7 58 తేది ఉ॥ 8 గంటలకు ఓరియంటల్ మిడిల్ స్కూలు ప్రారంభింపబడును కావ ప్రవేశము కోరు విద్యార్థులు, 15-7 58 తేదిలోపుగా, యీ దిగువ యెడ్రెసుకు దరఖాస్తులు పంపించవలెను ఈ సంవత్సరం ఒకటవ ఫారం ప్రారంభించబడును.

డి యల్ నరసింహరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సింహాచలం దేవస్థానము, సింహాచలం.
వాల్తేరు, ఆర్ యస్

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డా. పిల్లా పాపయ్య పాత్రుడుగారు బ్రదర్సు

19, దక్షిణ మాడావీధి, మైలాపూరు, మదరాసు-4. Phone 71854.

బ్రాంచి: 7, హారంగపాణి కోవిల తూర్పువీధి, కుంబకోణం

అన్ని మందుల షాపులలోను దొరుకును



సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల పాటి లేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ కుష్టరోగ నివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మ మిచ్చు అద్భుతి సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము

డా॥ కే టి కృష్ణమూర్తి ఆచారి & సన్సు
5/22, మేల్ మాయిల్ (P O) N A Dt S. India.

ఈ ప్రకటన జాగ విలువ ఎంత?

ఒక కాలం అంగుళము చొటు తెలుసుకొనటవలన మనకు పూర్తి వివరములు అందినట భావింపరాదు ప్రకటనదాతు ఆకటు చెల్లించుటవలన యెంత పర్సెంటేజ్ అగునో కూడా తెలిసికొనవలసియున్నది ఇది ఆవశ్యకము కూడా

ఇది యెట్లు నిక్కచ్చిగా తెలియును? ప్రకటనదాతు? ప్రచురణకర్తలు ఎకటన యేజెన్సీలుకలిసి యొక్క ప్రత్యేక సంస్థ ఆడిట్ బీరో ఆఫ్ సర్క్యులేషన్స్ అను సంస్థను స్థాపించి ఇందులో ప్రముఖ ప్రచురణలన్నియు చేరియున్నవి ఎబిసి వారిచే నియమింపబడు ఆడిటర్లు ప్రచురణకర్తలను సభ్యుల సర్క్యులేషన్ వివరములను ఒక నిర్దిష్టమైన విధానముద్వారా క్రమముగా పరిశీలించుట. ప్రచురణకర్త సర్క్యులేషన్‌కు నిదర్శనము ఎబిసి ప

గంటల పంచాంగం

నిలంబనామ సం॥ ఆషాఢ శు॥ పూర్ణిమ 1958 సం॥ జూలై 1 మంగళవారం సూ॥ పూర్ణిమ 11-38 మూల 7-38 వర్జ్యం 6 0ం7-38 సు వర్జ్యం 16-56ల 18 38 సు

బు॥ ప్రథమ జూలై 3 బుధవారం బు॥ ప్రథమ 10 27 పూర్వా 7-7 వర్జ్యం 15-9 ల 16 46 క్ష.

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొకరుండిన కడకడ తుదిశ్రమను తన మదుముఖుడ కగు జా భాంబు నది నీయకునిని మదాయుషు పరమదర్శకమగు నెల్లన్ (సుభాషితము)

నిలంబనామ సం॥ ఆషాఢ శు॥ పూర్ణిమ

మంగళ వారం

లెబనాన్ పరిస్థితి

లెబనాన్ తిరుగుబాటు కేవలం ఆ దేశానికి సంబంధించినదేనని, ఈ వ్యవహారాన్ని లెబనాన్ ప్రభుత్వమే సర్దుబాటు చేసుకోవలసి వుంటుందని సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ స్పష్టంగా ప్రకటించారు. వీరూట్ అధికారులకు శ్రీ హామర్షెల్డ్ అభిప్రాయం అనియంగా వుండడం సహజమే. స్థానికంగా ప్రజ్వరిల్లిన అల్లరులను అణచివేయడానికి, దేశంలో శాంతి భద్రతలను కాపాడ్డానికి లెబనాన్ ప్రభుత్వం విదేశాల సహాయాన్ని కోరడం ప్రభుత్వ బలహీనతను మాత్రమే సూచిస్తున్నది సమితి కార్యదర్శి స్పష్టప్రకటనానంతరం కూడా లెబనాన్ ప్రభుత్వం విదేశీ సహాయాన్ని అర్థించడం విపరీతంగా వున్నది. ఇంత వరకు తిరుగుబాటుదారులకు ఇతర దేశాల సహాయం లభించినా, లభింపకపోయినా, తిరుగుబాటును అణచివేయడానికి ప్రభుత్వ పక్షాన విదేశీ సేనలు కోర్కెం కల్గించుకుంటే, సంయుక్త అరబ్ రిపబ్లిక్ బాహాటంగానే తిరుగుబాటుదారులకు సహాయం చేయవచ్చును

లెబనాన్‌లోని ఇప్పటి పాలక వర్గంవారు తమ అధికారాన్ని నిలబెట్టుకొనడానికి విదేశాల సైనిక సహాయాన్ని అర్థించడం ముందాలోచన, దూరదృష్టి లేకపోవడంవల్లనే కొంతకాలం వీరు అధికారాన్ని నిలుపుకొనవచ్చును కాని, క్రమంగా లెబనాన్ పరాధీనమైపోయే ప్రమాదం వున్నది. చైనాలో జనరలిస్సిమో చాంగ్ కైషెక్ అమెరికా సహాయంతో తమ అధికారాన్ని నిలుపుకొనడానికి ప్రయత్నించారు. ఫలితం, వారు చైనా భూభాగాన్నే వదలి వెళ్ళిపోవలసి వచ్చినది. లెబనాన్ ప్రభుత్వం ఇటీవలి చరిత్రనైనా గమనింపకపోవడం అత్యంత శోచనీయము. పశ్చిమ రాజ్యాలు కూడా లెబనాన్ అభ్యర్థనను పురస్కరించుకుని సేనలను పంపడానికి నిశ్చయించుకునే పక్షంలో, పశ్చిమాసియాలో సోవియట్ రష్యా ప్రవేశానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించినవగును

